క్లుప్తంగా

శివాలయం అభివృద్ధికి రూ.10వేలు విరాళం

హాలియా : పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాత మల్లిఖార్జున్‌బాబు రూ.10,116 విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు దాత మల్లిఖార్జున్‌బాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బందిలి పెద్ద సైదులు, తేలపోలు శేఖర్, పల్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, పిల్లి తిరుపతయ్య, రాయల వెంకన్న ఉన్నారు.

బాధితుడికి జానారెడ్డి పరామర్శ

పెద్దవూర : అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మండలంలోని గర్నెకుంట గ్రామానికి చెందిన కొట్టె కొండయ్యను సోమవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆయన స్వగృహంలో పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్‌రెడ్డి, ధర్మారెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్ తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మిర్యాలగూడ : పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 25మంది లబ్ధిదారులకు రూ.7.70లక్షల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ కోటిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశ్యంతో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణావత్ లలిత, మాలె సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులు పంపిణీ

పెద్దవూర : మండలంలోని గర్నెకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శంకర్ తన సొంత ఖర్చులతో ఉచితంగా అందించిన ఐడీ కార్డులు ,టై, బెల్టులను ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, డీవీఎన్‌రెడ్డి, దాత శంకర్, సీహెచ్ వెంకటయ్య, పగిళ్ల వెంకటయ్య, బోయ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సహకార బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు

హాలియా : మండలంలోని కొత్తపల్లి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలోని ప్రజలకు, సహకార సంఘం బ్యాంకు ఖాతాదారులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పగిళ్ల శ్రీనివాసులు ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రంజిత్ కుమార్, సెక్రటరీ రావుల సత్యం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నందికొండలో వనభోజనాలు



నందికొండలో వన భోజనాలకు వెళ్తున్న ఆరో వార్డు ప్రజలు

నాగార్జునసాగర్ : శ్రావణ మాసంలో నందికొండ ప్రజలు వనభోజనాలకు వెళ్లడం అనాదిగా ఆచారం. సోమవారం ఆరో వార్డులోని మహిళలు, పిల్లలు, పెద్దలంతా వంట సామగ్రిని బుట్టలు, తట్టల్లో పెట్టుకొని వన భోజనాలకు వెళ్లారు. కోడిపుంజులు, యాట పోతులను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి ముందు బలి ఇచ్చారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ ఆదాసునాగరాణి, చిన్న గురువయ్య, ముసలయ్య, కనకయ్య, ప్రసాద్, నరేష్, నాగార్జున, యాకూబ్ సైదులు, విష్ణు, మురళి పాల్గొన్నారు.

బడుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట

- మండల స్థాయి టీఎల్ఎం మేళాల నిర్వహణ
- పెద్దవూరలో పాల్గొన్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి



పెద్దవూర : టీఎల్ఎం మేళాలో ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



తిరుమలగిరి : ప్రతిభకనబర్చిన ఉపాధ్యాయులకు ప్రశంసపత్రాలను అందజేస్తున్న అధికారులు



చింతపల్లి : మాట్లాడుతున్న మండల విద్యాధికారి

పెద్దవూర: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దీనికి నిదర్శనమే ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు అని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి(టీఎల్ఎం) మేళాను ప్రారంభించి మాట్లాడారు. డబ్బుతో సాధ్యం కానిది కేవలం చదువుతో ఎంతటి ఉన్నత పదవినైనా సాధించవచ్చునని తెలిపారు. చదువుకు పేదరికం అడ్డుకాదని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీఎల్ఎం మేళాలో 39 పీఎస్, 3 యూపీఎస్ పాఠశాలలు పాల్గొని లోకాస్ట్ మెటీరియల్స్‌తో అద్భుతమైన టీఎల్ఎం ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లను ఎమ్మెల్యే అడిగి పనితీరును తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో మండలాన్ని వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు జిల్లా స్థాయి ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న తరి రాములును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎమ్యీవో తరి రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, బోయ నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దండ వీరారెడ్డి, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మీ ప్రభ, దేవేందర్, సహదేవి, పార్వతి పాల్గొన్నారు.

టీఎల్ఎంతో సులభతర బోధన

గుర్రంపోడు : బోధనా అభ్యసనా సామగ్రి(టీఎల్ఎం)తో సులభతర బోధనతోపాటు విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలుగుతారని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి టీఎంఎల్ మేళా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎల్ఎం ప్రదర్శనలో మండలంలోని 50 పాఠశాలలు పాల్గొనగా ప్రతిభ చూపిన పది పాఠశాలలను జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి, రాగిణి, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎస్. యాదయ్య, సంధ్యారాణి, పీఆర్‌టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కోదాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు..

అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలి

త్రిపురారం : తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే విధానంలో విద్యా బోధన కొనసాగించాలని తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎంపీడీఓ విజయకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మండల వ్యాప్తంగా గ్రామాల్లోని పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నో కాస్ట్- లో కాస్ట్ విధానంలో తయారు చేసిన బోధనా పరికరాల ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన లక్ష్మీ తండా పాఠశాలకు మొదటి బహుమతి, పెద్దదేవులపల్లి పాఠశాలకు రెండో బహుమతి, రూప్ల తండా పాఠశాలకు మూడవ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్ల రవి కుమార్, ఉమ్మడి సైదిరెడ్డి, అత్తి వెంకటేశ్వర్లు, వరమ్మ, సక్రు నాయక్, హనుమాన్ నాయక్, శివ శంకర్, మధు కుమార్, దశరథ, రమణమ్మ, కల్పన, శ్రీదేవి, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

వినూత్నమైన రీతిలో బోధించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యార్థులకు వినూత్నమైన రీతిలో బోధించి వారిలో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీయాలని తహసీల్దార్ అనీల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళాను ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ భిక్షంరాజు, ఎస్ఐ వీర శేఖర్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తయారు చేసిన టీఎల్ఎంను వారు పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. టీఎల్ఎం లో ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుహాసినీ,అరుణాకుమారి, శ్రీనివాస్, పరశురాం, సైదులు, సైదిరెడ్డి, వినయ్ కుమార్, రాజేష్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బోధనాభ్యాసన సామగ్రితో గుణాత్మక విద్య

చింతపల్లి : గుణాత్మక విద్యను అందించడంలో బోధనాభ్యాసన సామగ్రి దోహదం చేస్తుందని ఎంఈఓ నీరుడు అంజయ్య అన్నారు. సోమవారంమండల పరిధిలోని కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి (టీఎల్ఎం) మేళా నిర్వహించారు. ఈ మేళాలో మండలానికి చెందిన 34 పాఠశాలలు తమ ప్రతిభావంతమైన బోధన సామగ్రిని ప్రదర్శన మేళా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, చింతపల్లి కాంప్లెక్స్ హెడ్‌మిస్ట్రెస్ రమావత్ లక్ష్మి, వీటి నగర్ కాంప్లెక్స్ హెడ్‌మిస్ట్రెస్ మునిని కృష్ణమ్మ, వింజమూరు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ, పీఆర్‌టీయూ సెక్రటరీ శ్రీనివాస్, తపస్ అధ్యక్షుడు వేణుగోపాల్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్‌మాస్టర్లు నారాయణ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పద్మ , ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది నరేష్, సీఆర్పీ సైదులు, లక్ష్మి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత



స్వర్ణ రథం ప్రారంభోత్సవంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన సోమవారం దేవరకొండలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వర్ణరథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో హరియానా మాజీ గవర్నర్ దత్తాత్రేయతో కలిసి పాల్గొని మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులు దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం మాడ వీధుల చుట్టూ స్వర్ణ రథాన్ని అర్చకులు తిప్పారు. పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర రాజు

మిర్యాలగూడ అర్బన్ : నేరాలను అదుపుచేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు కూడళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సోమవారం టూ టౌన్ సీఐ సోమనర్సయ్యతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఉన్న కెమెరాలకు అదనంగా మరో 33నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని పట్టణంలో ఇప్పటివరకు మొత్తం 81కెమెరాలు ఉన్నాయన్నారు. పట్టణం మొత్తం కవర్ అయ్యే విధంగా మరికొన్ని కెమెరాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. రోడ్డుకిరువైపులా ఉన్న వ్యాపారులు ప్రతి ఒక్కరూ తమ దుఖాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రోడ్డును కవర్‌చేసేలా దుఖాణాల బయట కూడా సీసీ కెమెరాలు పెట్టాలని సూచించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో 'వ్యాన' ఆవిష్కరణ



మలబార్‌లో 'వ్యాన'ను ఆవిష్కరించి మాట్లాడుతున్న స్టోర్‌హెడ్ సమీర్

మిర్యాలగూడ : పట్టణంలోని సాగర్ రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో సోమవారం సరికొత్త రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను స్టోర్ హెడ్ సమీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పేరుగాంచిందన్నారు. ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ వేడుక చేసుకునే అద్భుతమన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కొత్త కలెక్షన్‌ను, జెమ్‌స్టోన్ ఆఫర్‌ను వినియోదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్, కస్తమర్లు రజియా, నవ్య, లిఖిత, అఖిల, వైశాలి, సౌజన్య, మాధురి, శ్వేత, సాక్షి పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులపై వేధింపులు మానుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లతో పాటు కార్మికులపై అధికారుల వేధింపులు మానుకోవాలని టీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ నల్లగొండ రీజినల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి వెంకటరత్నం, రీజియన్ కార్యదర్శి కడియం రమేష్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో అసోసియేషన్ డిపో అధ్యక్షుడు బాల అధ్యతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీలో ఈపీకే పేరుతో కండక్టర్లు, కెఎంపీఎల్‌లతో పాటు బస్సు డ్యామెజీ పేరుతో డ్రైవర్లను వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. పండుగల సమయంలో షెడ్యూల్ డ్యూటీలను స్పెషల్ డ్యూటీలుగా మార్చి ఆదనపు కిలో మీటర్లకు ఇన్సెంటీవ్ ఇవ్వవకపోవడం, వారానికి మూడు సార్లు స్పెషల్ ఆఫ్ చేస్తున్న వారిని స్పెషల్ ఆఫ్‌లో డ్యూటీలు చేయించకుండా వారితోనే డబుల్ డ్యూటీలను చేయిస్తున్నారని ఆరోపించారు. డబుల్ డ్యూటీ చేసినవారికి సీఎఫ్‌లను క్యాన్సల్ చేసి డ్యూటీలు బుక్ చేయడం చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఆ అసోసియేషన్ నాయకులు భాగ్యరాజు, ఆర్‌జే మెర్సీ, కెపి సింగ్, హతిరాంనాయక్, రాజేష్ తదితరులున్నారు.

సీపీఎస్ ధర్నాను విజయవంతం చేయాలి



గుర్రంపోడు : ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి

మిర్యాలగూడ టౌన్ : సెప్టెంబరు 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌వద్ద సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ పట్టణ అధ్యక్షుడు మునగాల రాంరెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీపార్క్ పాఠశాలలో 'చలో హైదరాబాద్' కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు యాదగిరిరెడ్డి, చింత మధు, కలమ్మ, హబిబా, జయంతి, అరుణ, సీతారాములు, గులాం అహ్మద్, ఉన్నారు.

పెద్దవూర : సీపీఎస్ రద్దుకు వచ్చే నెల ఒకటో తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు దుర్గాప్రసాద్, దండ వీరారెడ్డి, ఎంఈఓ తరి రాములు, శేషు, వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, దేవేందర్, లక్ష్మీప్రభ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్1న సీపీఎస్ రద్దు కోసం ఏర్పాటు చేసిన ధర్నాకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు కాలం నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మోడల్ స్కూల్‌లో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కందిమళ్ల కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి నోముల యాదగిరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, ఎస్. యాదయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సంఘ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

రియల్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ : తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం నందిపాడులోని టీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ అధ్యక్షుడిగా తాళ్లపల్లి నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లింగంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా నీలం అంజిబాబు, దేశిరామ్, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులుగా పసుపులేటి శ్రీనివాస్ రావు, పోగుల యాదయ్య, కోశాధికారులుగా మర్రి ఆనంద్, పులి శ్రీనివాస్, మాధవరెడ్డి, విజయ్‌కుమార్, రమావత్ కోటేశ్వర్‌రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యుగేందర్, దాసరాజు జయరాజు, డీవీకే సుబ్బారావు, సాధిక్ పాల్గొన్నారు.

ఎత్తిపోతలకు, మేజర్లకు నీటిని విడుదల చేయాలి

వేములపల్లి : మండలంలోని ఎత్తిపోతలకు, మేజర్లకు తూములకు ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎత్తిపోతల పథకాలు, సాగర్ ఎడమకాల్వ కింద ఎండిపోతున్న వరి పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, వడ్డెగాని సైదులు, పఠాని శ్రీను, ఉయ్యాల వెంకన్న, సైదులు, సోమయ్య పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ అర్బన్ : పెద్దవూర మండలంలో ఉన్న హాస్టల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున ఆ హాస్టల్‌ను గిరిజన తండాలు, ఆవాసాలు ఎక్కువగా ఉన్న త్రిపురారం మండలం చెన్నయ్యపాలెంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. వినతి అందించిన వారిలో బీసీ జేఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ చేగొండి మురళీయాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, పాల్గొన్నారు.

దేవరకొండలో శాంతి ర్యాలీ



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

దేవరకొండ: పాలస్తీనా గాజాలో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలకు సంఘీభావంగా సోమవారం పట్టణంలో జమీయత్ ఉలేమా ఏ హింద్, ఇస్లాహే ముఅష్రా కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జమీయత్ నేత ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు శాంతిని కోరుకోవాలని, యుద్ధాలు మానవాళికే ప్రమాదకరమన్నారు. తక్షణమే యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతిని కోరే విధంగా దేశాలన్ని ముందుకు రావాలని ఆర్డీఓ కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, తయ్యబ్ మౌలానా, సయ్యద్ మాజిద్, పట్టణ అధ్యోఉడు యూసుఫ్, ఇలియాస్ పటేల్, నజీర్, మోహినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ.55వేల ఆర్థిక సాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న ఆగ్రో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు

హాలియా : పట్టణంలోని ఆగ్రో (ఫెస్టిసైడ్) కంపెనీలో పనిచేసిన నిడమనూరు మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన గంగరాజు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాడు. అతడి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కంపెనీ సభ్యులు గుర్తించారు. హాలియా ఆగ్రో ఎంప్లాయీస్ యూనియన్, కంపెనీ సభ్యులు, ఫెస్టిసైడ్ షాపు యజమానుల ద్వారా సేకరించిన రూ. 55వేల విరాళాలను సోమవారం బాధితుడు గంగరాజుకు దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణే విజయానికి పునాది

మిర్యాలగూడ టౌన్ : యువతకు క్రమ శిక్షణే విజయానికి ఒక పునాది రాయి వంటిదని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మలిగిరెడ్డి భీమార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు 31(టి) బెటాలియన్ అధికారి సుబేదారి, మేనేజర్ మాధవరావుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్‌సీసీ ఎంపిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ నిత్య జీవితంలో క్రమ శిక్షణతో కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి ఉన్న స్థానాలకు చేరుకోవాలన్నారు. యువతలో సైనిక శిక్షణ ద్వారా రక్షణ శాఖపై ఆసక్తి కలుగుతుందన్నారు. దేశ సేవ చేసే భాగ్యం లభిస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలోనే నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీటీఓ డాక్టర్ న రేష్, బెటాలియన్ అధికారులు మల్లయ్య, కృష్ణ, కళాశాల అధ్యాపకులు, పాల్గొన్నారు.

బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



మిర్యాలగూడ : పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు



మిర్యాలగూడ టౌన్: పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు



మిర్యాలగూడ టౌన్: బీసీ సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పాపన్నగౌడ్ 375వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొఘలులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్నగౌడ్ అయినప్పటికీ ఆయనకు అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి మహనీయుడి ఘనతను భావితరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కైలాబ్‌నాయక్, శేఖర్‌రెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, చౌగాని వెంకన్న, మహేష్, కాకునూరి బసవయ్య గౌడ్, పోలగాని వెంకటేష్, శ్రీనివాస్‌యాదవ్, ఈశ్వరాచారి పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని సాగర్ రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పలువురు బీసీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే రామచంద్రాపురంలోని బీసీ బాలుర హాస్టల్‌లో సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని బీసీ సంక్షేమ సంఘంపట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, పెద్ద శ్రీను, మారం శ్రీనివాస్, మురళి యాదవ్, శిరసనగండ్ల ఈశ్వరాచారి, డాక్టర్ జాడీ రాజు, మహేష్, వెంకటేశ్వర్లు, గిరి, ధైద సత్యం మాదిగ, దుర్గయ్య. ఉన్నారు.

పాపన్న గౌడ్‌కు నివాళి

కొండమల్లేపల్లి : బహుజన రిజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ, జయంతిని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ ఐక్య కుల సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పందుల కోటయ్య గౌడ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ నాయిని మాధవరెడ్డి, ఊట్కూరి వేమన్ రెడ్డి, బహుజన నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలో కొప్పోలు, మొసంగి గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంత్యుత్సవాలను సోమవారరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు అయితగోని వెంకటేశం గౌడ్, పందుల రమేష్, బోయపల్లి సైదులు గౌడ్, వడ్డగోని గంగాధర్ గౌడ్, బల్గూరి లక్ష్మయ్య, రఘు, వెంకటేశ్వర్లు, సైదులు, బిక్షం, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

దేవరకొండ : బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని గౌడ సంఘం జేఏసీ జిల్లా చెర్మన్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ మండల పరిధిలోని తాటికొల్ గ్రామంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయ్, రేణు, కాటన్‌గౌడ్, శ్రీశైలం, బాలస్వామి, అశోక్, రాములు, లక్ష్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : బీసీ ఐక్య కుల సంఘాల ఆధ్వర్యంలో..



దేవరకొండ : నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్